# BLOOD DONATION CAMP ON 19TH JANUARY, 2018

1. On 19th January, 2018 blood donation camp was organized in association with Vasavi Club, Vijayawada. The camp was inaugurated by Sri Tunuguntla Srinivas, Vasavi Club District Secretary. 62 student members donated blood. Principal Dr. V. Narayana Rao, NSS Unit Programme Officers, NCC ANO also participated in the programme.



# PAPER CLIPPINGS ON 19th JANUARY, 2018

## రక్తదానంతో ప్రాణదానం



రక్తదాన శిబిరంలో కళాశాల సిబ్బంది

**ప్రజాశక్తి -వన్‌టౌన్**

రక్తదానం ప్రాణదానంతో సమానమని విజయవాడ అర్బన్ జిల్లా అర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కెబిఎస్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రెడ్ రిబ్బన్ క్లబ్, వాసవీ క్లబ్ విజయవాడ, డైనమిక్ కపుల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంత ప్రగతిని సాధించినా ఇప్పటి వరకు రక్తాన్ని పూర్తి స్థాయిలో కృత్రిమంగా తయారు చేసే పరిస్థితి లేదన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రక్తం సకాలంలో అందక ప్రాణాలను పోగొట్టుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ వి.నారాయణరావు మాట్లాడుతూ రక్తదానం చేసి అవసరమైన వారికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు నిర్వహించగా, క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి, అకడమిక్ డైరక్టర్ జే.పాండురంగారావు, రెడ్‌రిబ్బన్‌క్లబ్ విభాగ కన్వీనర్ ఎం.వి.శ్రీనివాసరావు, అధ్యాపకులు టి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో విద్యార్థులు

## రక్తదానం ప్రాణదానం

**వన్‌టౌన్, జనవరి 21 :** రక్తదాన ప్రాణదానంతో సమానమని అర్బన్, జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్ అన్నారు. కేబీఎస్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్, వాసవీ క్లబ్ విజయవాడ డైనమిక్ కపుల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నారాయణ రావు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రొగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు నిర్వహించగా క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణీ, అకడమిక్ డైరెక్టర్ పాండు రంగారావు, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగ కన్వీనర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**వన్‌టౌన్, జనవరి 21 (ప్రభన్యూస్) :** రక్తదానం ప్రాణదానంతో సమానమని విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తూనగుంట్ల శ్రీనివాస్ అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్, వాసవీ క్లబ్ విజయవాడ డైనమిక్ కపుల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంత ప్రగతి సాధించినా ఇప్పటి వరకూ రక్తాన్ని పూర్తిస్థాయిలో కృత్రిమంగా తయారు చేయలేకపోయారన్నారు. రక్తం దానం చేయటం ద్వారా వారి మానవత్వాన్ని చాటుకున్నవారవుతారన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం అలవాటుగా చేసుకోవాలని కెబియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. ఇప్పటి వరకూ పూర్తిగా రకానికి ప్రత్యామ్నాయంను కనుగొనలెకపోయారన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయిన సంఘటనల కోకొల్లలు ఉన్నాయన్నారు. అందుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదాపు అంచునున్న ప్రాణాలను కాపాడాలన్నారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న సందేహాలు విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జె. పాండు రంగారావు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం. సాంబశివరావు, వి. శేషగిరిరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగ కన్వీనర్ ఎంవి. శ్రీనివాసరావు, అధ్యాపకులు టీ. విజయబాబు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రన్సిపాల్, పాలకవర్గ సభ్యులు